# 5

# విశ్వాసపు ఎన్నిక (1:16-18)

జర్మనీ ప్రజలకు 1983వ సంవత్సరము చాలా ప్రత్యేకమైనది. పరస్పర విభిన్న జీవన సిద్ధాంతాలను నమ్మిన యిద్దరు చారిత్రాత్మిక వ్యక్తుల జన్మదినాలను ఆ సంవత్సరం జరిపారు. ఆ సంవత్సరం మార్టిన్ లూథర్ 500 సంవత్సర జయంతిగాను కార్ల్ మార్క్స్ జన్మ శతాబ్దిగాను గుర్తించబడింది. కార్ల్ మార్క్స్ సోషలిజంనకు పితామహుడు. దాని విస్తరణ అనేకుల ఆత్మను (మరియు తరుచుగా శరీరమును) బంధించింది. లూథర్, ఒక పునరుద్ధరణోద్యమ నాయకుడు, పాత బడిన ఆచారములతో కూడిన క్యాథొలిసిజం నుండి మతపరమైన స్వాతంత్ర్యమునకు ప్రజలను నడిపించాడు.

మన ప్రపంచమునందు, రెండు వేర్వేరు సిద్ధాంతాలు పనిచేయడమును మనము స్పష్టముగా చూడగలము. అంధకార సంబంధమైన ఈ లోకాధిపతి యొక్క శక్తి తరుచుగా ప్రజలను పాపము యొక్క బానిసత్వములోనికి తీవ్రముగా ఆకర్షిస్తున్నది. కాని యేసు క్రీస్తు యొక్క సువార్త మనుష్యులను ఆయన రక్తము ద్వారా స్వతంత్రులను చేస్తున్నది. ఒకటి మానవుని పతనము కొరకు పని చేస్తుండగా, మరొకటి మానవుని రక్షించుటకు పని చేయుచున్నది.

పోటిపడే ఈ రెండు జీవనశైలుల మధ్య మనము ఒక నిర్ణయమును ఎదుర్కొంటామని యాకోబునకు తెలుసు. దైవప్రేరణ ద్వారా, ఏది మంచిదో అతనికి తెలుసు. సరియైన నిర్ణయాన్ని మనకు చూపుటకు అతను ప్రయత్నిస్తున్నాడు. మనము విశ్వాసపు ఎన్నికను చేసుకోవాలని కోరుచున్నాడు.

### మోసమును ఎదిరించుటకు ఎన్నిక (1:16)

మోసపోకుడి (1:16) అని మనలను హెచ్చరించుట చేత మనము తీసుకొనే నిర్ణయములో యాకోబు సహాయము చేస్తున్నాడు. "దేనిని గూర్చి మోసపోదుము?" అని వెంటనే మనము అడుగుదుము. మునుపటి వచనములనుండి రెండు విషయములను పేర్కొనవచ్చు: బాహ్య సంబంధమైన కష్టముల ఉద్దేశము (1:2-4) మరియు అంతర్గత సంబంధమైన శోధనలకు మూలము (1:13-15). కాని అతడు ఏమి చెప్పదలచుకొన్నాడో దానిని చూపుచు ముందుకు వెళ్ళుచున్నట్టుగా కనబడుచున్నది. ఒక ప్రాముఖ్యమైన ఆలోచనకు పరిచయమువలె మోసపోకుడి అనే ఈ హెచ్చరిక తరుచుగా వాడబడినది (1 కొరింథీయులకు 6:9, 10; గలతీయులకు 6:7, 8).

ఈ పాఠ్య భాగమునుండి మనము అర్థము చేసుకోవలసిన ఆలోచనలలో ఒకటి ఏమనగా "ప్రియమైన సహోదరులు" మోసపోకుడి అని హెచ్చరింపబడిరి. యితరులకంటె సాతాను ఒక విశ్వాసిని మోసము చేయుటకు చాలా కష్టపడి పనిచేయును. క్రైస్తవులు చాలా తప్పుడు నిర్ణయాలు తీసుకొనగలరు - వారు మోసపరచబడుదురు.

### దేవుని మంచితనమును గుర్తించుటకు ఎన్నిక (1:17)

శోధింపబడుటకు మనము లోబడుచున్నామని, సాతాను వెంబడి వెళ్ళడమనేది ఏదో కొంత మంచి మనకు జరుగునని నమ్ముట ద్వారా మనము మోసపరచబడకూడదు. మనము దీనిని తెలిసికొనగలము ఎందువలనంటే, "శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (1:17) ఇది యాకోబు యొక్క పూర్వపు విషయాన్ని వివరిస్తున్నదని మనము అర్థము చేసుకొనవలెను. దేవుడు మంచి విషయములను మాత్రమే ఇచ్చినప్పటికి, 13వ వచనములో చెప్పబడిన విషయమువలె నాశనము చేసే శోధనను ఆయన యివ్వడు. దేవుడు యిచ్చినది ఏదో అది దయ మరియు సహాయము చేత గుర్తించబడుతుంది.

మానవుడు, తాను పూర్తిగా చేయగలనని అనుకున్నాక, తన పథకమునుండి దేవుని వదిలివేయుటకు ప్రయత్నించును. అతను టెక్సాస్‌లోని టైలర్‌నందున్న రోజా పువ్వుల తోటల అందాలను చూడటానికి; టెక్సాస్ హిల్ కంట్రి యొక్క సిలికవచములు, ఓక్లాహోమాలోని ముష్కాజి యొక్క రంగురంగుల పూలమొక్కలు, లేదా ఓజార్క్ పర్వతములలో పెరిగిన పత్రములను; చూడటానికి చాలా మైళ్ళదూరము ప్రయాణించాడు; కాని అక్కడ దేవుని సహాయము లేకుండా ఒక మొగ్గ, పుష్పము లేదా ఆకులు ఉండవని అతను అర్థముచేసు కొన్నట్లుగా కనబడలేదు.

కొంతమంది ఈ భాగమును "మంచి" బహుమతులు మరియు "పరిపూర్ణ" బహుమతులను వ్యత్యాసపరచడముచేత చాలా దూరముగా వాక్యమును విస్తరించి చూపిస్తారు. వారు "మంచి" బహుమతులను ప్రజలందరు పాల్గొనేవిగాను (ఆహారము, గాలి, నీరు, మొదలగునవి), మరియు "పరిపూర్ణ" బహుమతులను క్రీస్తునందున్నవారికి ఇవ్వబడు ఆశీర్వాదములని చూచెదరు. దేవుడిచ్చు, "బహుమతులను" గూర్చిన ఈ వేరుపరచుట బహుశ నిజమైయుండగా, అది యాకోబు యిక్కడ వ్యక్తపరచుచున్న అంశమునకు మించినదిగా కనబడును. శోధనలలో దేవుడు పాల్గొనుటను ఆయన దైవ స్వభావం నిషేధించునని మనము తెలుసుకోవాలని యాకోబు కోరుచున్నాడు (1:13, 17). ముందుకు వెళ్ళితే, మంచి మరియు పరిపూర్ణ బహుమతులు యిచ్చువాడు దేవుడు మాత్రమే (1:17). ఒక రోజు ఆశీర్వదించి, మరియు తర్వాత రోజు శోధించి, మనము పడిపోవుటకొరకు ఆయన మనలను హెచ్చించే ప్రయత్నము చేయలేదు. ఆయన "మారుచున్న నీడవలె ఆయన మారువాడు కాడు" (1:17; NIV) కాని నిరంతరము మనకు మంచివి మరియు పరిపూర్ణమైన బహుమతులు యిచ్చును. మనము దేవునిని ఎన్నుకొన్నప్పుడు, మనము మిక్కిలి మంచిదానిని ఎన్నుకొన్నామని మన మనస్సులలో ముద్రించబడాలి.

### దేవుని కృపను జ్ఞాపకము చేసికొనుటకు ఎన్నిక (1:18)

చెప్పబడిన అంశమును పునరాలోచన చేయుటకు, దేవుడు మనకొరకు ఏమి చేసాడో యాకోబు చెప్పుచున్నాడు. అతని ఖచ్చితమైన ఆలోచన, దేవుడు మనకొరకు ఏమిచేసాడని వారు గుర్తుచేసుకొన్నప్పుడు, విశ్వాసపు మార్గమును ఎంచుకొనుటకు వారి నిర్ణయము చాలా సులువుగా ఉండును.

విధేయుడైన ఒక విశ్వాసి కొరకు దేవుడు తీసుకొన్న మూడు చర్యలను యాకోబు పేర్కొనుచున్నాడు (1:18).

మొదటిది, "ఆయన ఎన్నుకొను" (NIV) అను మాట – KJV నందు ఈ మాట చెప్పబడిన దగ్గర కొంచెము వివరణ చెప్పుచూ, "ఆయన సొంత చిత్తమువలన" అని వ్యక్తపరచుచున్నది. దేవుడు తన మనస్సులో తీర్మానించుకొన్నాడు, మరియు అన్నీ సిద్ధముగా ఉన్నప్పుడు, మానవుని రక్షించుటకు కార్యక్రమమును ప్రారంభించాడు (గలతీయులకు 4:4, 5). మానవులందరికి రక్షణనివ్వడమనేది ఎల్లప్పుడూ దేవుని యొక్క కోరిక అయ్యున్నది (ఎఫెసీయులకు 1:4, 5; 1 యోహాను 2:2; మత్తయి 11:28). ఆయన తన మనస్సులో నిశ్చయించుకొని మరియు రక్షణనివ్వాలనుకొంటేనే తప్ప, దేవునిని బలవంతపెట్టే కారణాలేవి లేవు.

రెండవది, "సత్య వాక్యము చేత ఆయన మనలను కనెను." యాకోబు క్రొత్త జన్మను గూర్చి (యోహాను 3:5; తీతు 3:5) మాట్లాడుతున్నాడనే దానికి ఏ సందేహము లేదు. పాత పురుషుడు యేసు యొక్క మరణములోనికి సమాధి చేయబడు సమయము మరియు ఒక క్రొత్త మనుష్యుడుగా (జన్మించు) లేచు సమయము యిదే (రోమీయులకు 6:4). మనలను దాని వైపునకు నడిపించు ప్రతినిధి, మరియు ఈ క్రొత్త జన్మ గూర్చి బోధించునది "సత్యవాక్యమే." విలియం బార్క్లే చాలా క్లుప్తముగా యిలా చెప్పుచున్నాడు, "సత్యవాక్యమనగా సువార్త; ..."[1] లేఖనములు మనతో చెప్పుచున్న విషయములతో ఈ వాక్యము సరిపోతున్నది (రోమీయులకు 1:16; యాకోబు 1:21; 1 పేతురు 1:23).

మూడవది, "ఆయన సృష్టించిన వాటన్నిటిలో మనము ప్రథమ ఫలములుగా ఉండునట్లు" ఆయన సమస్తమును చేసాడు. మొదటి రెండు సమూహ పదాలు మూడవ పదమును చూపుచున్నవి. దేవుడు సృష్టించిన వాటన్నిటిలో ఒక క్రైస్తవుడు ఒక రకమైన "మొదటి ఫలముగా" ఉన్నాడు. "ప్రథమఫలములు" శ్రేష్ఠమైనవైనందున అవి పస్కా (లేవీయకాండము 23:10; ద్వితీయోపదేశకాండము 26:2) జరుగునప్పుడు సమర్పించబడినవి. ఈ పాత నిబంధన భావన క్రొత్త నిబంధలోనికి తీసుకురాబడినది మరియు ఈ ప్రస్తావన తరుచుగా వ్యక్తపరచబడినది (1 కొరింథీయులకు 15:20; 16:15; ప్రకటన 14:4). ఈ ఆలోచన, యాకోబునందు ఉపయోగించబడినట్లుగా, ద్వంద్వార్థమును యిచ్చునట్టుగా కనబడుచున్నది. మొదటిది, దేవుని సృష్టి అంతటిలో క్రైస్తవుడు శ్రేష్ఠమైనవాడని చెప్పుతున్నది. రెండవది, అనేక ఫలములు వెంబడించునని సూచిస్తున్నది.

**ముగింపు**

అపవాది యొక్క శోధనలను మనము ఎదుర్కొనునప్పుడు, దేవుడు మన కొరకు ఏమి చేసియున్నాడో జ్ఞాపకము చేసుకొందాము. ఆయన సృష్టిలో మనము ప్రథములుగా ఉండునట్లుగా "తిరిగి జన్మించుటకు" మనము "ఎన్నుకోబడినవారము."

సూచన

[1]William Barclay, *The Letters of James and Peter* (Philadelphia, Pa.: Westminster Press, 1960), 63.